

# పడుకోవమ్మ గుడ్లగూబ!

బొమ్మలు: భూరిబాయి



eklavya





# పడుకోవమ్మ గుడ్లగూబ!

బొమ్మలు: భూరిబాయి
అనువాదం: శ్రేయా చాదల్



eklavya





గుడ్లగూబ పడుకోవడానికి
ప్రయత్నిస్తోంది.





తేనెటీగలు జుమ్మంటూ
సందడి చేసాయి.

జుమ్మ్-జుమ్మ్-జుమ్మ్

జుమ్మ్-జుమ్మ్-జుమ్మ్

జుమ్మ్-జుమ్మ్-జుమ్మ్

గుడ్లగూబ పడుకోవడానికి
ప్రయత్నం చేస్తూనే ఉంది.

ఉడుత ధాన్యం
తినసాగింది.



కుటర్-కుటర్-కుటర్

కుటర్-కుటర్-కుటర్

కుటర్-కుటర్-కుటర్

గుడ్లగూబ పడుకోవడానికి
ప్రయత్నం చేస్తూనే ఉంది.







కాకులు అరవడం
మొదలుపెట్టాయి.

కావ్-కావ్

కావ్-కావ్

కావ్-కావ్

గుడ్లగూబ పడుకోవడానికి
ప్రయత్నం చేస్తూనే ఉంది.

వడ్రంగి పిట్ట చెక్కను
పొడుస్తూ ఉంది.

టక్-టక్

టక్-టక్

టక్-టక్



గుడ్లగూబ పడుకోవడానికి
ప్రయత్నం చేస్తూనే ఉంది.







పాలపిట్ట శబ్దం
చేయసాగింది.

టియం – టియం

టియం – టియం

టియం – టియం

గుడ్లగూబ పడుకోవడానికి
ప్రయత్నం చేస్తూనే ఉంది.

జింక తన కొమ్ములను
చెట్టుకు రుద్దడం
మొదలుపెట్టింది.

బరబర-బరబర

బరబర-బరబర

బరబర-బరబర



గుడ్లగూబ పడుకోవడానికి
ప్రయత్నం చేస్తూనే ఉంది.







కోకిల పాటలు
పాడసాగింది.

కుహూ కుహూ

కుహూ కుహూ

కుహూ కుహూ

గుడ్లగూబ పడుకోవడానికి
ప్రయత్నం చేస్తూనే ఉంది.

కోతులు ఎగురుతూ
దూకుతూ అరుస్తున్నాయి.

**ఖీ-ఖీ**

**ఖీ-ఖీ**

**ఖీ-ఖీ**



గుడ్లగూబ పడుకోవడానికి
ప్రయత్నం చేస్తూనే ఉంది.







పిచ్చుక కూడా
కిచకిచమంది.

కిచ్-కిచ్

కిచ్-కిచ్

కిచ్-కిచ్

గుడ్లగూబ పడుకోవడానికి
ప్రయత్నం చేస్తూనే ఉంది.

పసిరిక పిట్ట కొమ్మమీద
కూర్చొని మాట్లాడడం
మొదలుపెట్టింది.

ట్రిల్-ట్రిల్

ట్రిల్-ట్రిల్

ట్రిల్-ట్రిల్



గుడ్లగూబ పడుకోవడానికి
ప్రయత్నం చేస్తూనే ఉంది.







పావురం కూడా ఇబ్బంది
పెట్టడం మొదలుపెట్టింది.


గుటుర్‌గూ

గుటుర్‌గూ

గుటుర్‌గూ

గుడ్లగూబ పడుకోవడానికి
ప్రయత్నం చేస్తూనే ఉంది.

కొంతసేపటికి, రాత్రి
అయి చందమామ
వచ్చింది.



ఎక్కడా కూడా ఒక్క
చప్పుడు లేదు

అంతా నిశ్శబ్దంగా
ఉంది.







అప్పుడు గుడ్లగూబ
బిగ్గరగా అరుస్తూ

ఊః ఊః ఊః-ఊః

చన్-చన్-చన్

ఊః ఊః ఊః-ఊః

అందరినీ
నిద్రలేపింది!

పడుకోవమ్మ గుడ్లగూబ!

PADUKOVAMMA GUDLAGUBA!

Inspired by Pat Hutchins' popular picture book Good *Night, Owl!*, this story was adapted in the 1980s by **Kishore Bharti** for the Bal Gatividhi Programme. It has now been reimagined by Bhuribai.

Story: Eklavya Foundation
Translated by: Shreya Chadal
Editorial Support: P. Anuradha
Design: Kanak Shashi
© Illustrations: Bhuribai
Text Layout: Khizar Mohammad

Story: Eklavya

This book is licensed under the Creative Commons Attribution-Non-Commercial-NoDerivatives 4.0 International (CC BY-NC-ND40) license, full details of which are available at https://creativecommons.org/licenses/by-nc-nd/40/.

This book may be used, without modification, for free distribution for non-commercial purposes under the same Creative Commons license as above. In doing so, the original source must be accredited and the author, illustrator, and publisher must be credited. For any other use, please contact the publisher.

March, 2026/ First Digital Edition

Publisher: Eklavya Foundation
Jamnalal Bajaj Complex,
Near Fortune Kasturi, Jatkhedi, Bhopal - 462026 (MP)
Phone: +91 755-297 7770, 71,72
www.eklavya.in/books@eklavya.in
Email: wordsonwings@eklavya.in
books@eklavya.in





## భూరిబాయి

ఇది భూరిబాయి పిల్లల కోసం రాసిన తొలి పుస్తకం. ఈరోజు ఆమె భిలి శైలిలో వేసే చిత్రాలు, చైతన్యవంతమైన రంగులు, చుక్కల వినియోగంతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయి. అయితే పశ్చిమ మధ్యప్రదేశ్‌లోని ఝుబువా జిల్లాకు చెందిన భూరిబాయి చిన్నతనంలో అనేక కష్టాలు ఎదుర్కొని, కూలీ పనులు చేస్తూ జీవితం సాగించింది. ఆమెకు చిత్రలేఖనం మీద ప్రేమ ఎప్పుడూ తగ్గలేదు – జేగురు మన్ను, ఇండిగో, దీపావళి రంగులతో తన ఇంటి గోడలపై చిత్రాలు వేయడం ఆమెకు ఎంతో ఇష్టం.

భారత్ భవన్‌లో కూలీగా పనిచేసిన రోజుల నుంచి, జె. స్వామినాథన్ మరియు యూసుఫ్ సూచనతో తన ఇంటి గోడలపై వేసిన చిత్రాలను కాగితం పైకి తీసుకురావడం వరకు – ఆ ప్రయాణం ఆమెకు ఒక వింత. అడవి మొక్కలు, పక్షులు, జింకలు, కోతులను గీయడం తనకు ఎప్పుడూ ఇష్టమని ఆమె చెబుతుంది. అయితే ఒకే కథను అనేక పేజీలుగా విభజించి, పుస్తకంగా చెప్పడం మాత్రం ఆమెకు పూర్తిగా కొత్త అనుభవం.







## పడుకోవమ్మ గుడ్లగూబ!

గుడ్లగూబ పడుకోవడానికి ప్రయత్నం చేస్తూ ఉంది కాని ఎవరో ఒకరు, ఏదో ఒకటి దాని నిద్రను చెడగొడుతున్నాయి. ఇప్పుడు అది పడుకుందా లేదా...చదివి తెలుసుకోండి.

eklavya